
## ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపిన కొర్రెముల గ్రామస్తులు



ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన కొర్రెముల గ్రామనాయకులు దుర్గారాజు గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** రెండో దఫా ఎమ్మెల్యేగా ఎన్నికైన చామకూర మల్లారె డ్డిని బుధవారం కొర్రెముల గ్రామస్తులు ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కొర్రెములకు చెందిన వార్డు సభ్యులు దుర్గరాజు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పంచాయతీ వార్డు సభ్యులు దుర్గరాజుగౌడ్, జువ్వ స్వామి, నాయకులు కోళ్ల యాదగిరి, గొబ్బూరి మన్యం, గొబ్బూరి ఆదర్ష్, కె.విజయ్ ముదిరాజ్, కట్ట నగేశ్, వి.సురేందర్ రెడ్డి తదితరులున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

**ధారూర్ డిసెంబరు6,ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిది లోని నాగారం,గురుదొట్లలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సొసైటి సిబ్బందికి సూచించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని,తాలు లేకుండా తుర్పార పట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. సీఈవో నరసింహులు,ఏఈవో హరిప్రసాద్,సంతోష్,డైరెక్టర్లు అబ్దుల్ కరీం,తులసీరాం,సెంట్రల్ ఇన్‌చార్జీ బాబు గౌడ్,రఘు రాంరెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

## తాండూరు ప్రాంత అభివృద్దే ధ్యేయం

### కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
### టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్

**తాండూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంత అభివృద్దే ధ్యేయంగా కలిసి కట్టుగా పనిచేయాలని టీపీసీసీ రాష్ర ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ అన్నారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహార్‌రెడ్డిని గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం తాండూరులో ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రమేష్ మహారాజ్‌తో పాటు శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాకారంతో తాండూరు ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల అమలుతో పాటు అభివృద్ధి అనే ఏడో గ్యారెంటీని అమలు చేస్తామని అన్నారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో పార్టీ నాయకులు, కార్యకర్తలకు మరిత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన విధంగానే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లా ప్రాంతం నుండే ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. సీఎం సహకరాంతో మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి తాండూరు రూపురేఖలు మారుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తాండూరులో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి గెలుపుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల నాయకులు జనార్ధన్‌రెడ్డి, భీమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రవిగౌడ్, రాకేష్ మహారాజ్, పి. బస్వ రాజ్, కోర్వార్ నగేష్, చెనిమిళ్ల మల్లన్న, నాగప్ప, పట్టణ అధ్యక్షులు హబీబ్‌లాల, మాజీ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శపురుషుడు అంబేద్కర్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**తాండూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :** మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఆదర్శపురుషుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు కాంగ్రెస్ నేతలు కొనియాడారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బుధవారం తాండూరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో అంబేద్కర్ చౌక్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి వివిద రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు వేరువేరుగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ పార్టీ ఆద్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే సోధరుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ నేతలు పట్లోళ్ల నర్సింలు, పట్లోళ్ల బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు హాబీబ్‌లాల, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో.**

బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబెద్కర్ వర్ధంతి వేడుకలను తాండూరులో ఘనంగా జరుపుకొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ ముదిరాజ్, అసెంబ్లీ ఇంచార్జ్ దొరశెట్టి సత్యమూర్తి ఆద్వర్యంలో పలువురు నేతలు తాండూరు పట్టణంలోని అబేద్కర్‌చౌక్‌లో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలర్పించారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ నేతలు

**మేడ్చల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త ః** మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి మేడ్చల్ బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి, ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ తన గెలుపుకు కృషి చేసి మెజార్టీ అందించినందుకు ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని, నాయకులు కలిసి కట్టుగా ఉండి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, డబిల్‌పూర్ సర్పంచ్ గీతా భాగ్యరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు భాగ్యరెడ్డి పాల్గొన్నారు.

## కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి

**కడ్తాల్,డిసెంబరు 06 ప్రభాతవార్త :** శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి కడ్తాల్‌లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి 2023 ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్యూటీ చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, ఎస్సై హరిశంకర్‌గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధఃపాతాళం నుండి ఆకాశం ఎత్తుకు ..

### కంచుకోటలో మెరిసిన కాంగ్రెస్
### జీవం పోసిన ఐక్యత చైర్మన్ సుంకిరెడ్డి
### ఏడాదిలోనే అనూహ్యాంగా పెరిగిన గ్రాఫ్
### కలిసికట్టుగా సాధించిన విజయం

**ఆమనగల్లు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** కల్వకుర్తి కంచుకోటలో హస్తం మరోసారి మెరిసింది. అధఃపాతాళానికి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ ఐక్యమత్యంతో ముందుకు సాగి విజయం సాధించింది. కల్వకుర్తి నియోజకవర్గంలో తన ప్రాభవం తగ్గలేదని నిరూపించి మరోసారి ప్రజాక్షేత్రంలో సగర్వంగా నిలిచింది. గత ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారినా ఎన్నికలకు ఏడాది కాలంలోనే ఎవ్వరూ ఊహించని విధంగా పుంజుకుని తమ లక్ష్యాన్ని సాధించారు. స్వల్ప కాలంలోనే కాంగ్రెస్ బలపడడానికి ఎన్ఆర్ఐ ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కారణంగా చెప్పవచ్చు. అంధపాతళంలోకి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి ఏడాది కాలంలోనే ఆయన పార్టీ క్యాడర్‌లో జవసత్వాలు నింపాడనే పార్టీ శ్రేణులు అనుకుంటున్నారు. 2014లో కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టింది. తెలంగాణ ఏర్పడిన తరువాత జరిగిన ఎన్నికలు కావడంతో తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ గాలి, బీజేపీ సానుభూతి పవనాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి కల్వకుర్తి కంచుకోటలో హస్తం జెండాను ఎగురవేశారు. కానీ 2018లో జరిగిన సాధారణ ఎన్నికలలో అనూహ్యాంగా కాంగ్రెస్ పార్టీ మూడోస్థానంలో నిలిచింది. ఆఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. అయితే తదనంతరం జరిగిన పరిణామాలలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కైన మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి నియోజకవర్గ రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ హోదాలో పదవులు వరించడంతో ఆయన కల్వకుర్తి రాజకీయాలకు మరింత దూరమయ్యారు. దీంతో పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో కాంగ్రెస్ క్యాడర్ ఇతర పార్టీలలోకి వలసలు వెళ్ళిపోయింది. ముఖ్యమైన నాయకులు లేని పార్టీలో ఉన్న క్యాడర్ అనాథలుగా మారిన పరిస్థితులు ఎదుర్కొన్నట్లు కనిపించింది. పార్టీలోని కీలక నేతలు పార్టీని వీడడంతో



స్థానిక సంస్థలలో పోటీ చేయలేని పరిస్థితులు వచ్చాయి. గ్రామాలు, పట్టణాలలో నాయకులను వేళ్ళమీద లెక్కపెట్టుకునే స్థితికి దిగజారింది. ఉన్న క్యాడర్ ఇతర పార్టీల హేళనలను తట్టుకుంటూ ముందుకు సాగారు. ఈక్రమంలో ఎన్ఆర్ఐ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పార్టీ టిక్కెట్టు ఆశించి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశాడు. బీటలు పడిన కోటను ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ ఆయన ఏడాది కాలం శ్రమించి పార్టీ శ్రేణులలో జవసత్వాలు నింపాడు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతూ రాఘవేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ జీవం పోశాడు. ఎంతగా అంటే 2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీ ఇస్తుందని చర్చించుకునే స్థాయికి తీర్చిదిద్దాడు. ఈసారి ఎన్నికలలో అనూహ్యంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి పార్టీ టిక్కెట్టు కేటాయించింది. ఇది కొంతమందికి రుచించక పోయినా, పార్టీ పెద్దలు సర్దిచెప్పి వ్యతిరేకులను సైతం ఎన్నికలకు సంసిద్ధం చేసి ఎన్నికల రంగంలోకి దింపారు. కసిరెడ్డి నారాయణరెడ్డి సౌమ్యుడనే ముద్రతో ఆయనను తీవ్రంగా వ్యతిరేకించిన వారు లేకపోయేసరికి క్యాడర్ గెలుపు దిశగా అంతా కలిసికట్టుగా పనిచేశారు. సీనియర్, యువజన కాంగ్రెస్‌లను సమన్వయం చేసుకుంటూ కసిరెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతూ ఎన్నికల చదరంగంలో పావులు కదిపారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, ఐక్యత చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని మండలాల్లో కీలక నేతలు సమన్వయంతో పనిచేయడం కలిసివచ్చింది. టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డిది కల్వకుర్తి సొంత నియోజకవర్గం కావడంతో కాంగ్రెస్ పార్టీ అదనపు బలం చేకూరింది. నియోజకవర్గంలోని ఇతర పార్టీలకు చెందిన కీలకనేతలకు రేవంత్‌రెడ్డి ఫోన్‌లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరడం కలిసివచ్చింది. బీజేపీకి వస్తున్న సానుభూతి పవనాలను అధిగమించి తమపట్టును కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలుపించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కానుకగా అందించిందని ప్రజలు అనుకుంటున్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి శనిలా ధరణి

## సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి





సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎం.శరత్‌చంద్రారెడ్డి, పాల్గొన్న ఎంపిపి వి.హారికమురళీగౌడ్, తదితరులు

**శామీర్‌పేట, డిసెంబరు 6, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రానికి ధరణి ఓ శనిలా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగాక త్వరలోనే ధరణిని రద్దు చేయటానికి చర్యలు తీసుకుంటుందని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఎంపిపి వి.హారికమురళిగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి విచ్చేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పలు అంశాలపై చర్చించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని, అభివృద్ధికి సహకరించాలని పలువురు కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు హాజరు కాని సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేయాలని జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి ఎంపిడిఓ వత్సలదేవిని ఆదేశించారు. ఈ సందర్భంగ పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ ధరణితో పేద రైతులకు, భూములు కల్గి ఉన్న వారికి అన్యాయం జరుగుతుందని సామాన్యులంత ధరణితో ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాటు కాగానే ధరణిని రద్దు చేయాలని కోరటం జరుగుతుందన్నారు. ధరణిలో మార్పులు తీసుకవచ్చి భూములు కల్గిన వారందరికి న్యాయం చేయటం జరుగుతుందన్నారు. మూడుచింతలపల్లి మండలానికి నిధులు కేటాయించక గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. జడ్పీ నుంచి కోటిన్నర రూపాయలు నిధులు కేటాయించి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ఎంసిపల్లి మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగ ఉన్నాయని,వాటిని త్వరలో పరిష్కరించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు హాజరు కాని అధికారుల జాబితా సిద్ధం చేసి నోటీసులు జారీ చేయాలని, మండల సమావేశాలకు రాని అధికారులు మిగతా రోజుల్లో విధులు ఎలా నిర్వహిస్తారని అన్నారు. మండల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించుకుందామని అధికారులు సహకరించాలని, బాధ్యతగ విధులు నిర్వహించాలని జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి వి.హారికమురళీగౌడ్‌తో పాటు వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎంపిడిఓ వత్సలదేవి, ఎంపిఓ సునిత, ఎంఇఓ వసంతకుమారి, ఎంపిటిసిలు నాగరాజు, హనుమంతరెడ్డి, అఖిలేష్‌రెడ్డి, కోఆప్షన్‌సభ్యుడు గౌస్‌పాష, సర్పంచులు అంజనేయులు, లలిత, శిల్ప, పలువురు పంచాయతీ కార్యదర్శులు, పలువురు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులు అధైర్యపడవద్దు

### ప్రజల్లోనే ఉంటూ.. అండగ ఉంటా
### టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 6, ప్రభాతవార్త** మేడ్చల్ నియోజకవర్గ ప్రజల్లోనే ఉంటానని, ఇక సేవకు డిగా పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగ ఉంటానని, అధైర్యపడవద్దని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో బిఆర్ ఎస్ అభ్యర్థిగ పోటీ చేసి గెలుపొందిన ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి (బిఆర్ ఎస్),కుటుంబసభ్యులు, బిఆర్ఎస్ నాయకులు విచ్చల విడిగా డబ్బులు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి గెలుపొందారని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికల్లో వాస్తవంగ నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే నని తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. బుధ వారం మేడ్చల్ జిల్లా విలేకరుల సమావేశంను ఏర్పాటు చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ అభ్య ర్థిగా పోటీ చేసిన తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడు తూ ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ డబ్బుల రాజకీయం చేసిం దని విమర్శించారు. గతంలో ఎంపిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి అక్రమంగ సంపాదించిన డబ్బును కుటుంబ సభ్యులందరు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఈ ఎన్నికల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారని బిఆర్ఎస్‌ది ఓ గెలుపు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య పద్దతిలో పేదవాడిగా, బడుగు, బలహీన వర్గాల బిడ్డగా ఎన్నికల్లో పోటీ చేసినట్లు ఆయన తెలిపారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎన్నికల నామినేషన్ అఫిడవిట్లలో తప్పుడు వివరాలు, సమాచారం ఎన్నికల కమిషన్‌కు ఇచ్చారని, ఆస్తుల, కేసుల వివరాలు కూడ సరిగ్గా ఇవ్వ లేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని కోరటం జరుగుతుం దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, సిఎంగా రేవంత్‌రెడ్డి కావాలని ప్రజలు కోరుకున్నారని, అదే తరహాలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడుతుం దని, సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయన్నారని తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు పలు చోట్ల దౌర్జన్యాలకు దిగటం, బెదిరింపులకు దిగారని విమర్శించారు. నీతి, నిజాయితీ ఉంటే ప్రజలకు సేవలు అందించాలంటే రూపాయలు ఖర్చు చేయకుండ ఎన్నికల్లో గెలువాలని ఆయన అన్నారు. పేదవాడిగ బడుగు,బలహీన వర్గాల నాయ కునిగ గుర్తించి ఈ ఎన్నికల్లో తనకు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆదరించి 1,52,598మంది ఓటర్లు ఓట్లు వేశారని, ఓట్లు వేసిన ఓటర్లకు, ఎన్నికల్లో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మద్దతు తెలిపిన వారికి తోటకూర వజ్రేశ్‌యాదవ్ దన్యవాదాలు తెలిపారు.

## పాలమూరు జిల్లా ముద్దుబిడ్డ రేవంతన్న

### సీఎంగా ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషకరం
### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.డి.ఇబ్రహీం

**షాద్‌నగర్, డిసెంబర్ 6, (ప్రభాతవార్త) :** పాలమూరు ముద్దుబిడ్డ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంతన్న తెలంగాణ రాష్ట్ర 2వ ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేయనుండటం చాలా సంతోషకరంగా ఉందని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మైనార్టీ నాయకుడు ఎం.డి.ఇబ్రహీం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ నియంత పాలనలో రాష్ట్రంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ చేపట్టిన తరువాత ప్రజా పాలన చేస్తారని, ప్రజల కష్టాలు తీరబోతున్నాయని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అభ్యర్థిగా రేవంత్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించగా పాలమూరు జిల్లా పులకరించిందని అన్నారు. అహంకారుల పాలన నుంచి తెలంగాణను విడిపించాలని రేవంత్‌రెడ్డి నిర్విరామంగా కష్టపడ్డారని, కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో రేవంతన్న నాయకత్వంలో తెలంగాణ ఉజ్వలంగా వెలుగొందుతుందని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో అభిమానులు తరలివెళుతున్నామని తెలిపారు.

## సబితారెడ్డికి ఆకులమైలారం బిఆర్ఎస్ శ్రేణులు శుభాకాంక్షలు



ఎమ్మెల్యేగా ఎన్నికైన సబితాఇంద్రారెడ్డికి శుభాకంక్షలు తెలిపిన ఆకులమైలారం గ్రామస్తులు

**కందుకూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** మహేశ్వరం శాసనస భ్యులుగా ఎన్నికైన మాజీ మంత్రి వర్య లు పి సబితా ఇంద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆకుల మైలారం గ్రామస్తులు. బుదవారం పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు గొరిగె రాజుల అద్వర్యంలో అకులమైలారం గ్రామానికి చెంది న బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో సబితా రెడ్డి నివాసానికి తరలివెల్లి బుకేలు అందించి అబినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతు ఇటీవల జరిగిన సాదారణ ఎన్నికలలో తనను అదరించి తన విజయానికి కృషిచేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు, మహేశ్వరం నియో జకవర్గం ప్రజలు మూడు సార్లు నన్ను అదరించి అక్కున చేర్చుకుని శాసనసభకు ఎన్నుకచేయడం మరువ లేనిదని వారి నమ్మకాన్ని వమ్ముచే యకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తు ప్రజా సమస్యల పరిష్కారంలో తనవంతు బాద్యతను నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. అకులమైలారం ఉపసర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఉపసర్పం చ్ అంజయ్య, నాయకులు పాండు, తిరుపతి, సురేందర్, రవీందర్, నర్సింహ్మా, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం

**యాచారం డిసెంబరు6,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా ఆయన కుమారుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి ఇబ్రహీంట్నం నుండి యాదగిరి గుట్టకు పాదయాత్ర చేపట్టారు.బుధవార మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పాదయాత్రాను విజయవంతంగా పూర్తి చేసుకొని యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన ప్రజలందరికి నమ్మకంతో నియోజకవర్గంలోని అన్ని విధాలుగా అభివృద్ధి కోసం కృషి జరుగుతుందని అన్నారు.ఉద్యమకారులు కోరుకున్న విధంగా సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ పాదయాత్రలో మంకాల దాసు,జాన్,హనుమద్ల ఆనంద్, తదితరులు ఉన్నారు.

## రంగన్న గెలుపు ఊహించినదే

**ఆదిభట్ల డిసెంబరు6,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు ముందే ఊహించామని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు.40 సంవత్సరాల తర్వాత ఇబ్రహీంపట్నం గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రంగారెడ్డి గెలుపులో ఎలాంటి ఆశ్చర్యం లేదని గెలుపు ముందే ఊహించామని తెలిపారు.ప్రచారంలో భాగంగా ఊరు ఊరు తిరుగు తున్న సందర్భంగా రంగారెడ్డి వారి సమస్యలు తెలుసుకోవడం ప్రజలు స్వాగతించిన విధానం,రంగన్న కోసం కష్టపడిన కార్యకర్తలు చూసి గెలుపు తథ్యమని ఆరోజు అనుకున్నామన్నారు.అలాగే రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని డిసెంబరు7న ఎల్బిస్టేడియంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తుండడంతో భారీగా ప్రజలు,కార్యకర్తలు తరలిరావాల్సిందిగా పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి నిరుద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

## పదవుల కోసం నేతల ఆరాటం ..!

### కారు దిగి హస్తం వైపు వెళ్లాలని ప్రయత్నం..
### తాండూరులో జోరుగా చర్చ..



**తాండూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :** రాజకీయాలలో ప్రతి ఒక్క నాయకుడు తన ఉనికి చాటుకోవాలని ప్రయత్నం చేస్తుంటారు. తను ఉన్న పార్టీలో తనకు గుర్తింపు, గౌరవం దక్కక పోవడంతో మరో పార్టీలోకి వలసలు చేరుతుంటారు. ఎన్నికలకు ముందు కొంతమంది నాయకులు ఉనికి కోసం పార్టీలు మారడం సహాజమే. అయితే, పదవుల కోసం ఆరాటపడే నాయకులు కొంతమంది ఎన్నికల తర్వాత పార్టీలు మారడం స్వార్థపూరితమని అనిపిస్తుంది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఓటమిపాలవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనుంది. ఈ క్రమంలో కొందరు నాయకులు బీఆర్ఎస్ హాయాంలో స్వీకరించిన తమ నామినేటెడ్ పదవులను కాపాడుకునేందకు తీవ్రంగా ఆరాటపడుతున్నట్లు తెలుస్తుంది. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఓడిపోవడం.. కాంగ్రెస్ పార్టీ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాల్లో గెలిచి పట్టు సాధించడం జరిగింది. అయితే, బీఆర్ఎస్ పార్టీలో ఉన్న కొందరు నాయకులు తమ నామినేటెడ్ పదవులను కాపాడుకునేందకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తమ పదవులను కాపాడుకునేందకు కారు దిగి హస్తం పార్టీలో చేరేందకు సిద్దమైనట్లు తెలుస్తుంది. ఎలాగైనా పదవులను కాపాడుకోవాలని.. నామినేటెడ్ పదవిలో కొనసాగాలని ఎవరికి వారు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అయితే, పదేళ్ల తరువాత ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన నేతలు కూడా నామినేటెడ్ పదవులను ఆశిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్న నాయకులు పదవుల కోసం ఆరాటపడుతూ పార్టీ మారుతున్నట్లు పుకార్లు రావడంతో ఆ పార్టీ నేతల్లో చర్చ కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు పదవులు కట్టబెట్టాలని.. వ్యతిరేక వర్గీయులు పదవులను ఆశించి పార్టీలో చేరితే తిప్పి కొట్టాలని పలువురు నాయకులు బహిరంగంగా అనుకుంటున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,డిసెంబర్ 06, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన నివాసం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన రిజర్వేషన్లు పెట్టడం వల్లనే తాను ఎస్సీ రిజర్వ్‌గా ఉన్న నియోజకవర్గంలో పోటీ చేసే అవకాశం వచ్చిందని, ఎంతో మంది రిజర్వేషన్ల వల్లనే ఉన్నత ఉద్యోగాలు సాదించి ఉన్నత పదవుల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అలాంటి మహానీయుడి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరం నడువాలని అన్నారు. ఈ కార్యక్రంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుర్లపల్లి రమేశ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి జాఫర్, అయ్యుబ్ అన్సారీ, మల్లేశం, ప్రతీభ్, దీపక్, జంగయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్

## కూనంనేని సాంబశివరావుకు సన్మానం



కూనంనేని సాంబశివరావును సన్మానిస్తున్న జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి ఖాలెక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్6 ప్రభాతవార్త:** కొత్తగూడెం నూతన శాసన సభ్యులుగా ఎన్నికైన సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును బుధవారం మెదక్ జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి టీ.ఎం. ఖాలెక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మగ్దూం భవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటే కొత్తగూడెం సీటుతో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి బీఆర్ఎస్ పార్టీని ఓడగొట్టామన్నారు. బీఆర్ఎస్ సీపీఐ పార్టీకి ద్రోహం చేసిందని, ప్రస్తుత ఎన్నికల్లో కేసీఆర్ సీపీఐ పార్టీని తక్కువగా అంచనా వేసినందుకు కేసీఆర్‌ను ఓడించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజాగౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అశోక్‌చారి, జంగం స్వామి, ఎండి. అజీజ్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం

**-బీజేపీ నాయకులు పంజా విజయ్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న పంజా విజయ్ కుమార్

**మెదక్ అర్బన్, డిసెంబర్6 ప్రభాతవార్త:** ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని బీజేపీ నాయకులు పంజా విజయ్ కుమార్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని మాయా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, తనకు సహకరించిన ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. వచ్చే స్థానిక సంస్థల్లో బలపడాలని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానన్నారు. త్వరలోనే మెదక్ పట్టణం నుండి కార్యకలాపాలు చేపడతానని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం కృషి చేస్తామన్నారు. మెదక్ నుంచి పటాన్‌చెరు వరకు రైల్వే మార్గం ఏర్పాటు విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, నిజాం షుగర్ ఫ్యాక్టరీ మళ్లీ తెరిచే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉందని, నియోజకవర్గానికి కావలసిన నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ క్యాక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నల్లాల విజయ్, పట్టణ అధ్యక్షులు ప్రసాద్, ఆకుల రాముల, మంద మధుసూదన్‌రెడ్డి, అధికార ప్రతినిధి నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఏదుల్లాపూర్‌లో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు



ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న హరికృష్ణ, కీర్తన హనుమంతరావు

**శివ్వంపేట, డిసెంబర్6 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామంలో ఈ నెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించడానికి గ్రామస్థులందరూ కలిసి ఏర్పాట్లు చేస్తున్నారు. 7వ తేదీన గురువారం దర్గాలో పాత్యాలు తీయడం, పోచమ్మతో పాటు గ్రామ దేవతలకు పూజలు చేయడం, అదేవిధంగా గ్రామ పొలిమేరలో పుల్గం పోయడం, 8వ తేదీన ఊరడమ్మ, బొడ్రాయి, లింగమయ్యల విగ్రహాల ప్రతిష్ట, అదే రోజు బియ్యాలు పోసుకోవడం, 9వ తేదీన పుల్గంవాడలో ఊరడమ్మకు గావురంగం తీయడం, 10వ తేదీన గ్రామంలో ఊరడమ్మకు గావురంగం, ఊరి పొత్తి, 11వ తేదీన గ్రామ దేవతలకు బోనాలు తీయడం వంటి ఉత్సవాలు చేయనున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు సకల సౌకర్యాలు చేస్తున్నారు. గ్రామంలో ప్రతిష్టించే గ్రామ దేవతల విగ్రహాలను స్థానిక సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు విరాళంగా అందజేస్తున్నారు. ఈ ఉత్సవాల కార్యక్రమాలకు పరిసర ప్రాంత భక్తులు, గ్రామస్థులు తప్పకుండా హాజరైన భగవంతుల కృపకు పాత్రులు కావాలని సర్పంచి కీర్తన హనుమంతరావు కోరుతున్నారు.

## శ్రీగురుపీఠం శిలాన్యాస మహోత్సవాన్ని జయప్రదం చేయండి

**-ప్రసాద్ ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ రమణాగౌడ్**

**శివ్వంపేట, డిసెంబర్6 ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతను మరింత పెంపొందించేందుకు గాను శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో ప్రసాద్ ట్రస్టు చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గుంటూరు శ్రీ విశ్వంజీ విశ్వయోగీ మహారాజ్ కర కమలములచే భగళాముఖి అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ సారథ్యంలో గురువారం ఉదయం 8.45 నిమిషాలకు నిర్వహించబోయే శ్రీ గురుపీఠం శిలాన్యాస మహోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని ఆధ్యాత్మికవేత్తలు, షిర్డీ సాయి భక్తులు, భగళాముఖి అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో తప్పకుండా హాజరు కావాలని ప్రసాద్ ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఈ శిలాన్యాస కార్యక్రమానికి ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్‌రావు, సునితా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా వస్తున్నారని ఆయన అన్నారు. అతిరథ మహారథులు పాల్గొనే శిలాన్యాస కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

# అంబేద్కర్‌కు ఘన నివాళి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న ఎమ్మెల్యే



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

### కొల్చారం మండలంలో...

**కొల్చారం, డిసెంబర్6 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్థంతి సందర్భంగా బుధవారం కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారి ప్రక్కన బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంగాయిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన్నగారి ఆగంగౌడ్, సీనియర్ జర్నలిస్టు జైపాల్, 7వ వార్డు మెంబర్ పీఎల్. రాజు, విద్యా కమిటీ చైర్మన్ మమత యాదయ్య, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్‌గారి కృష్ణ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పుర్ర మహేష్, మ్యాతరి రాజు, బాలరాజ్, జాను, శ్రీకాంత్, ప్రతాప్, గిరి. పి. రాజు, నారాయణ, కె. రాజు, నితిన్, నాని, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

### శివ్వంపేటలో...

**శివ్వంపేట, డిసెంబర్6 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత కీర్తి శిఖరం, భారత రత్న డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ ఆశయాలను తప్పకుండా కొనసాగించాలని దంతాన్‌పల్లి సర్పంచి కన్నారం దుర్గేష్, చెన్నాపూర్ సర్పంచి బోళ్ల భారతి భిక్షపతిలు అన్నారు. అంబేద్కర్ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ప్రభాకర్‌రెడ్డి, పారిశుద్ధ్య కమిటీ చైర్మన్ బోళ్ల ఆంజనేయులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రామచంద్రంగౌడ్, బోయిని రవీందర్ యాదవ్, ఎర్కలి భిక్షపతి, చంద్రయ్య, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట మున్సిపల్‌లో...

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో బుధవారం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అభ్యుదయ దళిత సంఘం అధ్వర్యంలో రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ అభ్యుదయ దళిత సంఘం నాయకులు మద్దెల రవి, మాజీ ఎంపిటిసి బండి రంగయ్య, కౌన్సిలర్ రెడ్డి విజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మెరుగు మహేష్, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, పోతుల మహేష్, మెరుగు రాజు, రాజవెని ప్రశాంత్, సంఘం నాయకులు పోతుల మోహన్, మద్దెల ఊశయ్య, మెరుగు బద్దిరాజ్, మద్దెల శ్రవణ్, తప్పటి రమేష్, మెరుగు మాధవ్, శ్రవణ్, అదిజాంబవ యూత్ నాయకులు చెప్యాల రాజశేఖర్, పెరిక వినయ్, పెరిక నాంపల్లి, ఏకలవ్య సంఘం నాయకులు కెమ్మసారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అక్బర్‌పేటభూంపల్లిలో..

అక్దర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటస్వామిగౌడ్, గజభీంకర్ అశోక్, యాదవరెడ్డి, చంద్రశేఖర్, సుమలత, చంద్రం, సురేందర్‌రెడ్డి, ఎం.డి.అబీద్, నరేష్, బాలనర్సు, హనుమంతరెడ్డి, ముత్యాలు, దుబ్బరాజం, స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నశంకరంపేట మండలంలో...

**చిన్నశంకరంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్ అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ సృష్టికర్త, న్యాయ కోవిదుడు రాజ్యాంగం ద్వారా దేశానికి దశ,దిశ చూపిన మహానుభావుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### పటాన్‌చెరు పట్టణంలో :

**పటాన్‌చెరు, నవంబర్ 6, ప్రభాతవార్త:** రాజ్యాంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం నేటి తరాలకు సదా ఆచరణీయమని పటాన్‌చెరు శాసనసభ్యులు మహిపాల్‌రెడ్డి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జీఎంఆర్ పూలమాలలు వేసీ ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

### వెల్దుర్తి మండలంలో..

**వెల్దుర్తి, డిసెంబర్6 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ రూపశిల్పి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవీందర్, అశోక్, సాయిలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి వుండాలి : ప్రిన్సిపల్ సత్యనారాయణ

**సిద్దిపేట టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగి వుండాలని సిద్దిపేట బాలుర జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సత్యనారాయణ ఉద్బోదించారు. ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి వుంటే వాటి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా మెలగవచ్చని వివరించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకుంటే వారి కుటుంబీకులుకూడా వాటిబారినపడకుండా కాపాడుకోవచ్చని వివరించారు. నేరగాళ్ళు ప్రజలను బురిడీ కొట్టే పద్ధతులను తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు కౌన్సిలింగ్ నిర్వహకులు కనకచంద్రం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడంతోపాటు ఇలాంటి విషయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సైబర్ క్రై సీఐ శేఖర్ పలు రకాల సైబర్ నేరాలు జరిగే తీరును వివరించారు. వాటి బారిన పడి ఎందరో అమాయకులు బలయ్యారని, వారి కుటుంబాల్లో కలతలు రేకెత్తాయని, డబ్బులు పోయి ఆర్థికంగా నష్టపోయారని వివరించారు. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా వుండాలంటే జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుందని వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నగేష్, రఘురాజ్, ప్రసాద్, రమణ, రాజ్యలక్ష్మి, రాజశేఖర్, విజయ భాస్కర్, ఫాతిమ, అశోక్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సత్యనారాయణ

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందాం



పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామని హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తెలిపినట్లు సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. హైదారాబాద్‌లోని ఎల్లా హోటల్‌లో పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత 10 యేండ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించారని తెలిపినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అరు గ్యారెంటీల హామీల అమలుకై సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలి సంతకం చేస్తారని చెప్పినట్లు అయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే అమలు చేసి తీరుతుందని చెప్పినట్లు తెలిపారు. సిఎంగా రేవంత్‌రెడ్డి పేరు ప్రకటించినందుకు పార్టీ అగ్రనేతలకు అత్తు కృతజ్ఞతలు తెలిపారు. అయన వెంట పార్టీ నాయకులు గయాజుద్దీన్, రాశాద్, నజ్జు తదితరులు ఉన్నారు.

## సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రకటనతో పార్టీ శ్రేణుల సంబరాలు



సిద్దిపేటలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్‌రెడ్డి నియామకం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తా సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపికృష్ణలు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుఖ:సంతోషాలతో జీవిస్తారని తెలిపారు. పార్టీ ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేసి ప్రతి నిరుపేదకు న్యాయం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కలిమొద్దీన్, అర్షద్, మున్నా, అజ్మత్, కిషన్, కనకయ్య, సలీమ్, శివకృష్ణ, సాయిప్రతాప్, ఖాజా, ఇమ్రాన్, వంశీ, సీతాబాలు, శంకర్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సునితా లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన తుక్కాపూర్ బీఆర్ఎస్ నాయకులు



సునితా లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న తుక్కాపూర్ బీఆర్ఎస్ నాయకులు

**కొల్చారం, డిసెంబర్6 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాకిటి సునితా సునితా లక్ష్మారెడ్డి విజయం సాధించిన సందర్భంగా సునితా లక్ష్మారెడ్డిని బుధవారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి వెళ్లి సునితా రెడ్డి నివాసంలోని మర్యాదపూర్వకంగా కలిసి ముందుగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్యపడొద్దని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వప్పగారి శ్రీశైలం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆరె రవీందర్, ఆంజనేయులు, గంగయ్య, పార్టీ అధ్యక్షులు మల్లయ్య, నర్సింలు, అంజయ్య, దిగంబర్, సుధాకర్, శేఖర్, మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సునితా లక్ష్మారెడ్డిని కలిసిన శెట్టిపల్లి గ్రామస్థులు

**వెల్దుర్తి, డిసెంబర్6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శెట్టిపల్లి కలాన్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం నర్సాపూర్ నియోజకవ్గం నుండి గెలుపొందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలను ఆమెకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, బాలేష్, తిరుపతి, కొండల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లిళ్లకు పుస్తెలు,మెట్టెలు అందజేత



పుస్తె మెట్టెలు బహుకరిస్తున్న దృశ్యం

**శివ్వంపేట, డిసెంబర్6 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని పలు గ్రామాల్లో పేదింటి పెళ్లిళ్లకు ధాతలు బుధవారం వేరువేరుగా వారి స్వంత డబ్బులతో పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది. దంతాన్‌పల్లి గ్రామంలో కన్నారం లక్ష్మి, బూదయ్య దంపతుల కూతురు దివ్య వివాహానికి పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తన స్వంత డబ్బులతో పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది. లింగోజిగూడ గ్రామంలో దొంతి లక్ష్మి నర్సింలు దంపతుల కూతురు నందిని వివాహానికి తన స్వంత డబ్బులతో మండల పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ పుస్తెమెట్టెలు అందజేశారు. పెద్దగొట్టిముక్కుల గ్రామంలో మాదారం సంతోష, నర్సింలు దంపతుల కూతురు లావణ్య వివాహానికి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి తన స్వంత డబ్బులతో పుస్తె మెట్టెలు అందించి ఆదుకోవడం జరిగింది. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు దాతలు పుస్తె మట్టెలను అందించడం గొప్ప విషయమని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, దంతాన్‌పల్లి సర్పంచి కన్నారం దుర్గేష్, నాగభూషణం, శ్రీనివాస్, కుమ్మరి నాగరాజు తదితరులు ఉన్నారు.

## ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి

**చిన్నశంకరంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి ఉస్మానియ యూనివర్సిటి విద్యార్థి నేత హాలావత్ మోహన్ నాయక్ అన్నారు. బుధవారం నాడు ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణా స్వీకారం చేస్తున్న రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా వ్యతిరేఖ ప్రభుత్వాన్ని ప్రజలు చరమగీతం పాడారాని, ఇప్పుడు ప్రజా సంక్షేమ ప్రభుత్వం కొలువుదీరనుందని అన్నారు. తెలంగాణ ప్రజల నమ్మకం, భరోసా,ధైర్యం, మాట తప్పని, మడమ తిప్పని యోధుడు రేవంత్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మంది అమర వీరులు ఉద్యోగస్తులు, నిరుద్యోగులు,, యవకులు, అన్ని యూనివర్సిటీల విద్యార్థులు కలిసి పోరాటం చేస్తేనే వచ్చిన తెలంగాణ అని అన్నారు. తెలంగాణలో కేవలం వారి కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి, బంగారు తెలంగాణ పేరిట తన గడిని బంగారంతో నింపుకున్న కేసీఆర్ దోర ఆహంకారంతో ప్రగతి భవన్‌ఉ ప్రజలకు దూరం చేసిన నియంత అని అన్నారు.

## పుస్తెలు,మెట్టెల అందజేత



పుస్తె మట్టెలను అందిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త:** మండల పరిధి గవ్వలపల్లి గ్రామానికి చెందిన మాడబోయిన లక్ష్మయ్య, లక్ష్మీల కూతురు రమ్య వివాహం బుధవారం నాడు జరుగగా ఈ వివాహనికి మాజీ ఎమ్‌ఎపీ చైర్మన్ గంగా నరేందర్ పుస్తె మట్టేలను అందించారు. ఈ కార్యక్రమంలో పట్లోరి టింకూ, రెడ్డి ప్రదీప్, శ్రీనివాస్ రెడ్డి,రెడ్డి విశ్వాస్, గణేష్, సురేష్, ఎం. గణేష్ తదితరులున్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

**నర్సాపూర్ రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త:** అనుమానస్పద స్థితిలో ఒకరు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధి రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నాడు చోటు చేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... రెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివన్నగారి సత్యనారాయణ గౌడ్ ఇటుక బట్టి వ్యాపారం చేస్తుంటారు. మహరాష్ట్ర నాందేడ్‌కు చెందిన ప్రకాష్ (42) అతని భార్య,కొడుకులతో కలిసి తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసుకొని నివాసం ఉంటున్నారు. మంగళవారం అయితే తండ్రి ప్రకాష్ మద్యం తాగి గోడపడుతుండటంతో అతని పెద్ద కొడుకు ఇటుకబట్టీ యజమానికి ఫోన్ చేసి తెలుపగా సత్యనారయణ గౌడ్ వచ్చి సర్ది చెప్పి వెళ్లాడు. బుధవారం నాడు యజమాని సత్యనారాయణ ఇటుకబట్టీల వద్దకు వచ్చి చూడగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రకాష్ ఇంట్లోకి వెళ్లి చూడగా అక్కడ ప్రకాష్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. రాత్రి జరిగిన గోడవను మనసులో పెట్టుకొని ప్రకాష్‌మాధవ్‌ను అతని కుటుంబసభ్యులే ఒక బలమైన ఆయుధంతో తలపై కోట్టి చంపి ఎక్కడికో పారిపోయారని ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఇటుక బట్టీ యజమాని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్ఐ శివకుమార్ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను బాధితులకు అందజేత

**వెల్దుర్తి, డిసెంబర్6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో గతంలో మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్న నలుగురికి వారి మొబైల్ ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి స్వాధీనపర్చుకొని అందజేయడం జరిగిందని స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు. బుధవారం గుర్తించిన అట్టి మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్న వ్యక్తులు జ్యాల కళ్యాణ్, సతీష్, హరికృష్ణ, యాదగిరిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్న వ్యక్తులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మొబైల్ పోగానే ఫోన్‌పే, ఇతర యూపీఐ ఆప్స్ గల బ్యాంకు ఖాతాలను బ్లాక్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వుసురాం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను బాధితులకు అందజేస్తున్న పోలీసులు